క్లుప్తంగా

అరటిపండ్లతో అలంకరణ



కాటారం: శ్రావణమాసం మొదటి మంగళ వారం సందర్భంగా గారెపల్లికి చెందిన బచ్చు అశోక్‌గుప్త లలిత దంపతులు మండల కేంద్రం లోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆల యంలో ఆంజనేయస్వామిని అరటిపండ్లతో అలంకరించారు. అంతకముందు స్వామి వారికి ఆలయ పురోహితులు నిఖిల్‌శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆం జనేయ స్వామి విగ్రహం, చుట్టూ అరటిపండ్లు అత్యంత శోభాయమానంగా నెలకొనడంతో విశిష్టతను సంతరించుకుంది.

హనుమాన్ ఆలయంలో పూజలు



మల్హర్: శ్రావణ మంగళవారం సందర్భంగా మండలంలోని తాడిచర్ల హనుమాన్ ఆలయం లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా భక్తులు హనుమాన్ స్వామి భక్తి శ్రద్ధల తో దర్శించుకొని అభిషేకాలు చేసి, పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్ర మంలో మల్క మోహన్‌రావు, శ్రీధర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

పోస్ట్ మాస్టర్ పదవీ విరమణ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వ రంలో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తు పదవీ విరమణ పొందిన కామిడి మధుసూదన్ రెడ్డిని పోస్టల్ డిపార్టుమెంట్ అధికారులు మం గళవారం సన్మానించారు. 46సంవత్సరాలుగా విధులు నిర్వర్తించిన ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయనకు గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు.

కుక్కదాడిలో గాయాలు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఆరెపల్లిలో మంగళవారం ఓ వ్యక్తిని కుక్క తీవ్రంగా గా యపరిచింది. దీంతో ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లికి చెందిన రంపిన వీరన్న ఇం టి ఎదుట కూర్చున్న సమయంలో పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం చిట్యాల ఆస్పత్రికి, అక్కడ నుంచి భూపాలపల్లి సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కన్నాయిగూడెం: పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించే వాలీబాల్ పోటీల్లో మండ లంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొ నాలని ఎస్సై వెంకటేశ్ మంగళవారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు జట్లు వారీగా పోలీస్‌స్టేషన్‌లో పేరు నమోదు చేసు కోవాలని సూచించారు. విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతితోపాటు, జిల్లా కేంద్రంలో నిర్వహించే క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 87126 70089 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

వెంకటాపురం(కె): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కోరుతూ మంగ ళవారం తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్య క్షుడు అట్లూరి రఘురామ్ మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ డిక్లరేషన్ కోసం ఎలాంటి నిధు లు కేటాయించకపోవడం సరికాదన్నారు. నాయకులు కోగిల శ్రీను, సాధనపల్లి విజయ్‌కుమార్, తోట సతీష్, చిట్టెం ఈశ్వ రావు, అంకా దుర్గా, చక్రపాణి, నరేంద్ర, రాజు ఉన్నారు.

కన్నయ్య మరణం బాధాకరం

గోవిందరావుపేట: కుర్సం కన్నయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుర్సం కన్నయ్య మృతిచెందగా.. మంత్రి సీతక్క నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జయశంకర్ సార్‌కు ఘననివాళి



మల్హర్: జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ



మహాముత్తారం: జెడ్పీహెచ్‌ఎస్‌లో..

● వాడవాడలా జయంతి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధు లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జయ శంకర్ విగ్రహాలు, చిత్రపటా లకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ, తాడి చర్ల జూనియర్ కళాశాల, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఆయా గ్రామ పంచాయతీల్లో కార్య దర్శులు జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

జయంతి వేడుకలు

మహాముత్తారం: ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండ లంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పాఠశాలల్లో సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం,



జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాల వేస్తున్న నాయకులు

పోలీస్‌స్టేషన్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రొ ఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్ చార్జ్ ఎంపీడీఓ ఎండీ హుస్సేన్.. జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ అలుపెరుగని శ్రామికుడిలా పనిచేశారని గుర్తు చేశారు. గ్రామపం చాయతీల్లో జయశంకర్ జయంతి వేడుకలను అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నిర్వ హించారు. ఎంపీఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాకతీయ హైస్కూల్‌తోపాటు మండలం లోని జూకల్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ జయంతి వేడుకలను ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు రఘుపతి, రాజ్‌మహ్మద్, కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి

కాటారం: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పలువురు పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీ డీఓ కార్యాలయాలతోపాటు ఏఎంసీ కార్యాలయం, టీటీడబ్ల్యూఆర్, కేజీబీవీ, పలు గ్రామపంచాయ తీల్లో జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీ డీఓ బాబు, ఎంపీఓ వీరస్వామి, టీటీడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ రాజేందర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చల్ల సునీత, పంచాయతీ కార్యదర్శులు షగీర్‌ఖాన్, ఉమాదేవి, కరుణాకర్, ఏఎంసీ సిబ్బంది పంతకాని మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను కొనసాగించాలి

చిట్యాల :అమరుల త్యాగాలను కొనసాగించేం దుకు యువత ముందుకు రావాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కోరారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్, ఏఐపీఎస్ నాయ కులు గుర్రపు రాజేందర్, జన్నే యుగేందర్, సరిగొమ్ముల రాజేందర్, చందర్, కట్కూరి రాజేం దర్ పాల్గొన్నారు.



కాటారం: జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తహశీల్దార్, సిబ్బంది



మొగుళ్లపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



చిట్యాల: జూకల్‌లో జయశంకర్ సార్ చిత్రప టానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, తదితరులు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ: పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని రైతువేదికలో 156 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పరామర్శ

రేగొండ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టెం కోటి లింగం ఇటీవల ప్రమాదవశాత్తు కాలు జారి గాయ పడ్డాడు. మంగళవారం ఎమ్మెల్యే = సత్యనారాయ ణ రావు బాధితుడిని పరామర్శించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ శ్వేత, మండల ప్రత్యేక అధికారి శామ్యుల్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, నాయకులు సూదన బోయిన ఓంప్రకాష్, పున్నం రవి, చిగురుమామిడి కుమారస్వామి, వీరబ్రహ్మం, పట్టెం శంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, అమ్ముల రాజయ్య, జోరు సుదర్శన్, మైస భిక్షపతి, కాడగాని వెంకటేశ్, పత్తి తిరుపతి, మేకల భిక్షపతి, సాంబయ్య పాల్గొన్నారు.

రోడ్లపైకి పశువులను వదిలితే చర్యలు

కాటారం: రహదారులపైకి విచ్చలవిడిగా పశువు లను వదిలితే యజమానులపై చర్యలు తప్పవని ఎంపీడీఓ బాబు హెచ్చరించారు. మండల కేంద్రం లోని ప్రధాన కూడలి, జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో పశువులు సంచరిస్తుండటంతో ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై పలువురు ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శికి ఇటీవల ఫిర్యాదు చేయడంతో మంగళవారం పశువుల సం చారంపై ఎంపీడీఓ ఆరా తీశారు. రోడ్లపై తిరుగు తున్న పశువుల యజమానులను గుర్తించి నోటీసు లు అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదే శించారు. యజమానులు స్పందించకుంటే రోడ్లపై సంచరిస్తున్న పశువులను గోశాలలకు తరలిస్తామని



పశువుల సంచారంపై వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీఓ బాబు

ఎంపీడీఓ పేర్కొన్నారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామానికి చెం దిన రాధమ్మ ఇటీవల మృతిచెందగా.. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంగళ వారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్య క్షుడు జాగరి హరీశ్, రామారావు, రాము తదితరు లు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధు

బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరం



కాటారం: గంగారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



రేగొండ: మడతపల్లి గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు

● అంగన్‌వాడీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

కాటారం: మండలంలోని గంగారం, అంకుషాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు, చిన్నారులు గ్రామా ల్లో ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత, ప్రీ స్కూల్ విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు సులోచన, పుష్పలత, సునీత, షాహెదబేగం, శ్రీలత, హైమావతి, ఏఎన్‌ఎం మనోరమ పాల్గొ న్నారు.

పలిమెల : తల్లిపాలతో పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివరాణి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లులు, బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను మంగళవారం వివరిం చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుశీల, సత్యవతి, కిష్టబాయి, భారతి, శారద, పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని సోమనపల్లిలో అంగన్ వాడీ టీచర్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో మంగళ వారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అవగాహన ర్యాలీ అనంతరం అంగన్‌వాడీ కేంద్రం లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టిన ప్రతీ బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలనే పట్టించాలని సూచిం చారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు లింగమూర్తి, ఆశా కార్యకర్త రమ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే శ్రేయస్కరం

రేగొండ: పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. మండలం లోని మడతపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టగానే పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజిత, గర్భిణు లు, బాలింతలు పాల్గొన్నారు.

ఎన్‌ఏఎస్ సర్వే టెస్ట్ శిక్షణ పూర్తి

చిట్యాల: ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిండానికి నవంబర్‌లో నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే టెస్ట్‌కు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ పూర్తయినట్లు చల్లగరిగ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఎన్సీఈఆర్టీ, యూనిసెఫ్, అన్ని రాష్ట్రాల ఎస్సీఈఆర్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్, అన్ని రకాల పాఠ



సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీ

శాలల విద్యార్థులకు మూడో తరగతిలోని అభ్యసన సామర్థ్యాలపై జాతీయ స్థాయిలో న్యాయ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు రఘు పతి, ఊర్మిళ, కిరణ్, సదానందం, శ్రీకాంత్, తిరుప తయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం

వెంకటాపురం(ఎం): బాలల హక్కులపై ఆశా కార్య కర్తలు అవగాహన కలిగి ఉండాలని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారిణి రిషిత సూచించారు. మం గళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలపై నిర్వహించిన అవగాహన సద స్సుకు సోషల్ వర్కర్ జ్యోతి అధ్యక్షత వహించగా డాక్టర్ రిషిత మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని పిలుపు నిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి ఎస్.హరికృష్ణ, డాక్టర్ భవ్య, సూపర్ వైజర్ విక్రమ్, పీహెచ్‌ం శోభారాణి, హెచ్‌ఎస్ పుష్ప, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛదనం -పచ్చదనం



కాటారం: మొక్క నాటుతున్న తహసీల్దార్, మాజీ సర్పంచ్



మల్హర్: రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

కాటారం: మండలంలోని గ్రామపంచాయతీల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. రెండో రోజు మంగళవారం గ్రామపం చాయతీల్లో పరిసరాల పరిశుభ్రత, చెత్తాచెదారం తొలిగింపు, తాగునీటి క్లోరినేషన్, బ్లీచింగ్ చర్యలు చేపట్టారు. శంకరాంపల్లిలో తహసీల్దార్ నాగరాజు పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. గ్రామపం చాయతీ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగ జాల అశోక్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి నిల్వల తొలగింపు

మహాముత్తారం: స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా మంగళవారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఇం టింటా తిరుగుతూ నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. నిల్వ ఉన్న నీటిని పారబోసి సీజనల్ వ్యాధులపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పలిమెల : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీఓ, ముకునూరు గ్రామ పం చాయతీ ప్రత్యేక అధికారి చల్ల ప్రకాశ్‌రెడ్డి సూచిం చారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ముకు నూరు, బండారిగూడెంలో పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీఓ సమక్షంలో గ్రామంలోని నీళ్ల ట్యాంకులను శుభ్రపర్చి క్లోరినేషన్ నిర్వహించారు. గ్రామంలోని ఇళ్లలోకి సరఫరా అవు తున్న నీటి నమూనాలు సేకరించి క్లోరిన్ టెస్ట్ చేసి తాగునీరు స్వచ్ఛతను నిర్ధారించారు. అనంతరం వాటర్ ట్యాంక్ సమీపంలోని గడ్డిని తొలగించారు. కార్యక్రమంలో ఏపీఓ సునీత, పంచాయతీ కార్యద ర్శి బి.వినయ్‌కృష్ణారావు, అంగన్‌వాడీ టీచర్ దేవర నేని అరుంధతి, ఎంపీడబ్ల్యూ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

తాడిచర్లలో వైద్యశిబిరం

మల్హర్: స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్లలో మంగళవారం వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందిని పరీక్షించి, మందులు అం దించారు. జ్వరం వచ్చిన వారి రక్త నమూనాలు సేక రించి, ల్యాబ్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు స్వచ్ఛత పాటించాలి

రేగొండ(కొత్తపల్లిగోరి): ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి శామ్యుల్ అన్నారు. మంగళవారం కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్‌పూర్, కొనరావుపేట గ్రామా లలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ బాటిళ్ల వాడకాన్ని నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాల న్నారు. గ్రామంలోని ఏ రోజు చెత్త ఆ రోజే డంపిం గ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. గ్రామం లో ఫీవర్ సర్వే పూర్తి స్థాయిలో చేపట్టాలని, ఎవరికై నా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్పందిం చాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ రాంప్రసాద్, పం చాయతీ కార్యదర్శులు రాంబాబు, స్రవంతి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

కాళేశ్వరం: కాళేశ్వరంలో ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రామశాఖ కమిటీని మండల అధ్యక్షుడు మేరగు శేఖర్ ఆధ్వర్యంలో మంగళవా రం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చకినారపు సమ్మ య్య, ఉపాధ్యక్షుడిగా గోర శ్రీ కాంత్, ప్రధాన కార్య దర్శిగా చరణ్‌దాస్, ఇనుముల సంతోశ్, మేకల మహేశ్, బెల్లంపల్లి రాజయ్యను ఎన్నుకున్నారు.

మండల కేంద్రంలో వసతి గృహం ఏర్పాటు చేయాలి

టేకుమట్ల: మండల కేంద్రంలో వసతి గృహం ఏర్పాటు చేయాలని వీసీకే పార్టీ జిల్లా, మండల అధ్యక్షులు అనిల్, శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశా లను సందర్శించి, పాఠశాలలో మౌళిక వసతులపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చి విద్యనభ్యసించే బాలికలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ మండల కేంద్రానికి వసతీ గృహాన్ని మంజూరు చేస్తే బాలిక లు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుం దని అన్నారు. ఈవిషయంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా విద్యాధికారి చొరవ తీసుకోవాలని కోరారు.

కంగారు పెడుతున్న కోతులు

మల్హర్: నిత్యం పదుల సంఖ్యలో కోతులు ఇళ్ల మీదకి వచ్చి జనాలను కంగారుపెడుతున్నాయి. మల్హర్ మండలంలోని పలు గ్రామాల్లో కోతులు బీభత్సం చేస్తున్నాయి. ఇళ్లల్లోకి చొరబడి కూర గాయాలు, పప్పు, బియ్యం ఏది దొరికితే అది తీసుకుని పరుగెడుతున్నాయి. కోతులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ ఇబ్బందులు పెడుతున్నాయి. గుంపులుగా సంచరిస్తుండటంతో ఏమీ చేయ లేక ప్రజలు మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బారినుంచి కాపాడాలని కోరుతున్నారు.



కుంభపల్లిలో ఇళ్ల మధ్య సంచరిస్తున్న కోతులు